


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 17 జనవరి 2025 | 12 పేజీలు


- కాంగ్రెస్ టికెట్ కోసం ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి... ప్రసన్న హరికృష్ణ
- పోటా పోటీగా కాంగ్రెస్ నాయకులను కలుస్తున్న తీరు
- టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు. .
- ఇద్దరినీ వదులుకోలేకపోతున్న పార్టీ
- ఒకరు టీచర్స్, మరొకరు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ చేయాలని సూచన..??
- పట్టభద్రుల పోటికే.. సై అంటున్న ఇరువురు..
- ఆరు నెలలుగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యంలో నరేందర్ రెడ్డి ప్రచారం
- ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ
- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం



# అభయ హస్తం ఎవరికో..

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి... పార్టీ టికెట్ కోసం ఆశావాహులు తీవ్రంగా పోటీపడుతున్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి ఆల్ఫోర్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, మాజీ ప్రొఫెసర్, విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తే తమ విజయం సులభతరం అవుతుందని ఇద్దరు టికెట్ ఆశిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ముఖ్యులను, అధిష్టాన పెద్దలను కలిసి టికెట్ కోసం తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇద్దరికీ జిల్లాలో మంచి పట్టు ఉండడం... ఇద్దరు విద్యారంగంలో ఉండడం వలన పట్టభద్రుల స్థానానికి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం వీరిలో ఎవరికి టికెట్ ఇస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న...?? .

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో













## మలిసంధ్యలో...
# పండుటాకుల మనోవేదన..!

- తల్లిదండ్రులు నేటి సమాజంలో పిల్లలకు భారం..!?
- దిగులుతో తుది శ్వాస విడుస్తున్న వృద్ధులు..
- ఆస్తులు సంపాదించి బుక్కెడు బువ్వకు నోచుకుని వైనం...!!

సూర్య గంభీరావుపేట

2లో



# అర్హుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

2లో

- పంచాయతీల్లో పథకాలకు అర్హుల జాబితా ప్రదర్శించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య మానకొండూరు



# యథేచ్ఛగా అభివృద్ధి పనుల వేలంపాట

- అసోసియేషన్ ద్వారా పనుల అమ్మకాలు
- పోటీపడి కొనుక్కున్న కాంట్రాక్టర్లు
- మున్సిపల్ దుకాణ సముదాయంలో తతంగం
- పట్టనట్లుగా అధికారుల నిర్లక్ష్యం
- బల్దియాకు నష్టం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

8లో



# అభయ హస్తం ఎవరికో...





**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తుంది. ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారై ఉండడం, కావున తిరిగి సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానం చాలా ముఖ్యమైనది. అందులో భాగంగా పార్టీ టికెట్ కోసం ఆశావాహులు తీవ్ర ప్రయత్నాలు చేయడం...అభ్యర్థి ఎంపిక ఒకింత కాంగ్రెస్ పార్టీకి కష్టంగా మారింది. ఇద్దరు మంచి పోటీ ఇచ్చే అభ్యర్థులై ఉండడం, గెలుపు అవకాశాలు ఉండడంతో అధిష్టానం టికెట్ ఖరారులో ఆచితూచి అడుగు వేస్తుంది.. మధ్యేమార్గాన ఒకరిని పట్టభద్రుల ఎమ్మెల్సీకి... ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి మరొకరిని పోటీ చేయాల్సిందిగా వారికి సూచించినట్లు తెలుస్తుంది.. కానీ వీరు పట్టబద్ధుల ఎమ్మెల్సీ పోటికే ప్రాధాన్యత ఇవ్వడం వలన టికెట్ ఖరారు చేయడంతో జాప్యం జరుగుతుందని తెలుస్తుంది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వస్తుందో... లేక ఇంకెవరికైనా టికెట్ కేటాయిస్తుందో వేచి చూడాలి... అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి, మాజీ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ కచ్చితంగా పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే దృఢ సంకల్పంతో ఉన్నారు. మరి కొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో పార్టీ టికెట్ ఎవరికీ వస్తుందనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమవుతుంది.

# మలిసంధ్యలో... పండుటాకుల మనోవేదన..!

**సూర్య గంభీరావుపేట**

**ఆస్తులు సంపాదించి కన్న పిల్లలను ప్రయోజకులను చేస్తే చివరికి పండుటాకులు మలిసంధ్యలో మనోవేదనకు గురవుతున్నారు. తలకొరివి పెట్టడానికి కూడా రావడం లేదు. దయ లేని పుత్రులతో అనాధలుగా మారుతున్న తల్లిదండ్రులపై 'సూర్య 'అందిస్తున్న ప్రత్యేక కథనం....**

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు...అనే పాట నేటి సమాజంలో నిజమవుతోంది. కుటుంబ వ్యవస్థకు మానవీయ విలువలతో కూడిన జీవితం ఉండేది. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా నేటి పరిస్థితులు మారిపోయాయి. ప్రేమానురాగాలు మచ్చుకైనా కనబడకుండా మాయమై కుటుంబాలు చిన్నాభిన్నమైపోతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను కని పెంచి చక్కటి భావాలతో విద్యాబుద్ధులు నేర్పితే తల్లిదండ్రులు నేడు పిల్లలకు భారమై పోతున్నారు. ఆస్తులను పిల్లల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకొని తల్లిదండ్రులను రోడ్డున పడేస్తున్నారు. దయలేని పిల్లలతో అనాథలై తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఆఖరికి చివరి మజిలీలో తలకొరివి పెట్టడానికి కూడా కొడుకులు రాక పోవడం గమనార్హం. చివరికి కుంగి దిగులుతో తుది శ్వాస విడుస్తున్నారు.

**- వృద్ధుల ఆత్మహత్యలు అన్నీ కన్నీటి గాధలే...**

వృద్ధుల ఆత్మహత్యలకు కారణాలు ఏమైనా అన్ని కన్నీటి గాదలే కనిపిస్తున్నాయి. ఆస్తుల గొడవలు, అనారోగ్య కారణాలు ఒంటరిగా ఉండి మనోవేదనకు గురికావడం లాంటి కారణాలతో బయటపడకుండా చివరి మజిలీలో వృద్ధులు బలైపోతున్నారు.

**- తల్లిదండ్రులకు పిల్లలు అండగా ఉండాలి..**



జన్మనిచ్చి తమ జీవితాన్ని త్యాగం చేసి పెంచి పోషించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను పిల్లలు ఆదరువుగా అండగా ఉండాల్సిన వృద్ధాప్యాన్ని ఒంటరిగా చేసి నిర్భాగ్యులుగా మిగల్చడం మహా పాపం. ఆఖరి మజిలీలో ఆఖరి శ్వాస వరకు అండగా ఉండి సేవలు చేసి రుణం తీర్చుకుంటేనే మానవ జన్మకు సార్థకత ఉంటుంది. అనాధ అభాగ్యవృద్ధులకు అన్నివేళలా సేవలు అందించటానికి మా అనాధ వృద్ధాశ్రమం అండగా ఉంటుంది.

**- నంది అవార్డు గ్రహీత,మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు,మల్లుగారి నర్సయ్య గౌడ్, గంభీరావుపేట**

**తల్లిదండ్రులను వేధిస్తే చర్యలు...**



వృద్ధుల సంక్షేమానికి సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రత్యేక చట్టం అమలులో ఉంది. వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి. ఆస్తులు రాయించుకుని పోషించకుండా వృద్ధులను రోడ్డుపై వేస్తే ఆస్తిని రద్దు చేసే అవకాశం కూడా చట్టంలో ఉంది. పిల్లల్ని కని పెంచిన తల్లిదండ్రులను వేధింపులకు గురి చేయవద్దు. వృద్ధులను కంటికి రెప్పలా ప్రేమతో చూడాలి. వేధింపులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

**-ఎస్ ఐ,ఎల్. శ్రీకాంత్ గంభీరావుపేట.**

# అర్హుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య మానకొండూరు**

ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు. రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని ఏఈఓను, కొత్త రేషన్ కార్డు సర్వే గురించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలు అడిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఎంపికైన అర్హుల జాబితాను గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగుకు యోగ్యం లేని భూములను, వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వెర్షన్ చేసిన భూములు, లేఅవుట్ ఉన్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూములు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు వంటివి రైతు భరోసా నుండి తొలగించాలని స్పష్టం చేశారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్,తహశీల్దార్ రాజేశ్వరి,ఎంపీడీఓ వరలక్ష్మి,ఎం.పి.ఓ. కిరణ్ కుమార్,కార్యదర్శి రేవంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

## బేగంపేట పి.హెచ్.సి లో ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్... వైద్యాధికారి కి షోకాజ్ నోటీసు జారి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తూ,ఒక వైద్య అధికారి కి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నాడు ఉదయం 11.45 గంటలకు బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైర్హాజరు గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ స్టాఫ్ ఈ.ఉమా దేవి, హెల్త్ సూపర్వైజర్ కే.పుష్పవతి , ఎం.పీ.హెచ్.ఈ.ఓ ఏ. సీతా రామయ్య ను సస్పెండ్ చేసినట్లు, వైద్య అధికారి డాక్టర్ జె. ప్రదీప్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మండలంలో రైతు భరోసా సర్వే

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం లోని గునుకుల కొండాపూర్, మాదాపూర్, కాసింపేట్, గన్నేరువరం గ్రామాలలో రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సర్వేలో రెవెన్యూ శాఖ సిబ్బంది ఏఈఓ లు కలిసి ఈ సర్వే నిర్వహిస్తారు.రైతు భరోసా స్కీం లో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తిస్తారు.సాగుకు యోగ్యం కాని భూములు అనగా ఇల్లు లేదా కాలనీలుగా మారినా అన్ని రకాల భూములు, (హౌస్ సైట్స్), రోడ్లు, రియల్ ఎస్టేట్ లేఅవుట్,పరిశ్రమలు ,గోదాములకు,మైనింగ్ కి వినియోగిస్తున్న భూములు. ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు.రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములు సర్వే చేయడం మొదలైంది.ఈనెల 16వ తేదీ నుండి 20 తేది వరకు సాగుకు యోగ్యం కానీ భూములను సర్వే చేసి, 21,22 తేదీలలో సర్వే నంబర్లను ఫైనల్ చేసి గ్రామ సభ నిర్వహించి గ్రామ సభలో చదివి వినిపించడం జరుగుతుంది. గ్రామ పంచాయతీలలో ఈ సర్వే నంబర్లను డిస్ప్లే చేయడం జరుగుతుంది.ఇట్టి సర్వే కార్యక్రమంలో తహశీల్దర్ నరేందర్ ఎంపీడీఓ శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి ,ఏఈఓ ప్రశాంత్, సాయి కుమార్, అనూష, కీర్తి కుమారి, ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, ఆర్ ఐ రాఘవేందర్, %వీూూ% సాగర్, జూనియర్ అసిస్టెంట్ స్వప్న పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పీర్ బాబా పహాడ్ దర్గా ఉరుసు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని గుట్టపై గల పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. బుధవారం ప్రారంభమైన ఉసు ఉత్సవాలు బుధవారం రాత్రి పీర్ పహాడీ సాబ్ కు వివిధ గ్రామాల నుండి సందల్ గంధం తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. రాత్రి అంతా స్వామి వారి వద్ద కవాలి తదితర ప్రోగ్రాంలు నడిచాయి. భారీ ఎత్తున దుకాణాలు వెలిశాయి. రాత్రి నుంచే భక్తులు గుట్ట పైకి ఎక్కి స్వామి వారి వద్ద ఫాతిహా పూజ నిర్వహించి స్వామి వారి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఈ ఉత్సవాలకు గాను గోదావరిఖని పెద్దపల్లి కరీంనగర్ రామగుండం మంథని తో పాటు కమాన్ పూర్ ఎనిమిదవ కాలనీ తో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. అలాగే కరీం ఆధ్వర్యంలో అశ్వం యొక్క విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ప్రతి రజబ్ లో ఈ వేడుకలు ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో గురువారం సాయంత్రం ఉరుసు ముగిశాయి.

# ఈనెలాఖరులోగా నాలుగు కొత్త పథకాలకు ప్రభుత్వం శ్రీకారం

## మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య, ఇల్లంతకుంట**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లోను,మరో నాలుగు కొత్త పథకాలను ఈనెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి జాతర మహోత్సవంలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారులు, ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు పూనుకొనున్నట్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందన్నారు. ఈసారి అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించడం జరుగుతుందని, రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున నగదు అందిస్తామన్నారు. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధి దారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,నాయకులు కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, కె.మల్లేశం పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రసమయి

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని జంగారెడ్డిపల్లే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామీ జాతర మహోత్సవం గురువారం కొనసాగింది. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ హాజరు కాగా స్వాగతం పలికి మాజీ ప్రజాప్రతినిధులు,అర్చకులు,ఆలయ కమిటి సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.ఆయన జాతర మహోత్సవంలో రసమయి అందరిని అవ్వ బాగున్నవా తమ్ముల్లు బాగున్నరా అంటూ అందరిని ఆప్యాయంగ పలకరించారు.అనంతరం రసమయి మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి ప్రతి సంవత్సరం ఉవ్వెత్తున ఇక్కడికి మండల ప్రజలే కాక, వివిధ జిల్లాల నుండి వచ్చి ఆ స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయ అధికారులు, ఆలయ కమిటి, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు ,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేశామని గుర్తుకు చేశారు.రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పి వైస్ చైర్మేన్ శ్రీ సిద్దం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భారీ జనసంద్రంతో యువకుడి అంత్యక్రియలు

**- శోకసముద్రంలో మిత్రులు గ్రామస్తులు**

**సూర్య, బోయినపల్లి**



తడగొండ గ్రామానికి చెందిన కంబాల రాజు (25) సంవత్సరాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈనెల 9న పురుగుమందు త్రాగి నా ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగ. గురువారం గ్రామంలో రాజు అంత్యక్రియలో యువకులు, చిన్ననాటి స్నేహితులు, మిత్రులు, ప్రజలు, బంధువులు, ప్రజాప్రతినిధులు యువకుడి కి కన్నీటి వీడ్కోలు పలికారు. తల్లితండ్రుల రోదనను చూసి గ్రామస్తులు శోకసముద్రంలో కన్నీరు మున్నీరయ్యారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## శ్రీ సీతారాముల ఆలయ కమిటీ అధ్యక్షుడిగా దుబ్బాక రమేష్

**సూర్య, తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామంలోని రాములబండ శ్రీ సీతారాముల ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా మూడోసారి నియామక మైన దుబ్బాక రమేష్. పాత కమిటీనే కొనసాగిసున్నట్లు గ్రామస్తులు వెల్లడి. ఈ సందర్భంగా దుబ్బాక రమేష్ మాట్లాడుతూ మరికొన్ని రోజులలో నిర్వహించనున్న రాముల బండ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిం చడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నూతన అధ్యక్షు డికి,కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు.

## సామాజిక సేవా కార్యకర్తకు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం

**సూర్య, గంభీరావుపేట**



సామాజిక ప్రజా సేవకుడు జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్‌కు మా అనాధ వృద్ధాశ్రమంలో గురువారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బరుకుటం తిరుపతి కో కన్వీనర్ ఐరిగి సందీప్,గుండెల్లి కళ్యాణ్, నరేష్ వర్మ, కొత్తపల్లి ప్రవీణ్ బాబు, స్వామి ప్రశాంత్, స్వామి చంద్రం, ప్రవీణ్ ఉన్నారు.

## పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం తెలిపారు.మైనారిటీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు నాలుగు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సులో ప్రవేశం కోసం ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 15 లోపు కలెక్టరేట్లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ ఎఫ్26లో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. మరింత సమాచారం కోసం 9949910328 నంబర్ ను సంప్రదించాలని వారు కోరారు.

## సాధారణ ప్రసవాలపై సమీక్ష సమావేశం

**- డాక్టర్ ఎస్. రజిత**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆధ్వర్యంలో గవర్నమెంట్, ప్రైవేట్ హాస్పిటల్ గైనకాలజిస్టులతో సి సెక్షన్,సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలనే కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మొదటి కాన్పు లోనే సాధారణ ప్రసవాలు చేయాలని,సి సెక్షన్ తగ్గించాలని,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము నిబంధన అనుసరించి ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించాలని, పిసిపిఎన్ డిటి యాక్టు ప్రకారం రేడియాలజిస్ట్ పేర్ల సర్టిఫికెట్లను పొందుపరుస్తూ నిబంధనలను అనుసరించి రికార్డులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలినా ఆల్ఫ్రెడ్, జిజిహెచ్ సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ పెంచలయ్య, డిసిహెచ్ డాక్టర్ ఎం.సుగుణ గనకలజిస్ట్,డాక్టర్ నైమ,డాక్టర్ శోభారాణి,డాక్టర్ లీల శిరీష,డాక్టర్ ఉమా,డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలానికి కోటి 75 లక్షల రూపాయల నిధులు, మంజూరు చేసినందుకుగాను మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు ఇటుకల రాజు,జనరల్ సెక్రటరీ కాళీ చరణ్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత,సోషల్ మీడియా ఇంచార్జ్ కన్నె అరుణ్ కుమార్,బీజేవైఎం మండల అధ్యక్షుడు కోసిని వినయ్, అమర్,కొండ రాజు,శీను, బాల మల్లేశం,రాజు,మధుసూదన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

**సూర్య, తంగళ్లపల్లి**



రామన్నపల్లి గ్రామంలో ఉమెన్ సేఫ్టీలో భాగంగా బ్లూ కోర్టు సిబ్బంది,విధులు నిర్వహిస్తుండగా ఐకేపీ సెంటర్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యంసేవిస్తుండగా బ్లూ కోర్టు సిబ్బంది అక్కడికివెళ్లి వారి వివరాలను అడుగగా,అందులో ఉన్న గుండి ప్రశాంత్ తండ్రి దేవయ్య అనునతడు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి, పోలీస్ వారిని నెట్టివేస్తూ వారి విధులకు ఆటంకం కలిగించాడని,బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ప్రశాంత్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి,గుండి ప్రశాంత్ ను కోర్టుకు పంపగా ముద్దయికి 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ నేరెళ్ల శైలజ శ్రీకాంత్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని నేరెళ్ల శైలజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు 18.01.2025 నాడు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 17 జనవరి 2025




# అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణ అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 6వ, 7వ, 8వ వార్డులలో 1 కోటి 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో గురువార శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1 కోటి 5 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేయటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జగిత్యాల లో 70 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. మోతే చెరువు లో మురుగు నీరు చేరకుండా 2 కోట్ల 80 లక్షలతో ఎస్ టి పి ఏర్పాటు చేశామన్నారు. నూకపల్లి డబుల్ బెడ్ ఇండ్లను జగిత్యాల



మున్సిపల్ లో కలిపే ప్రక్రియ తుది దశలో ఉందని,గవర్నర్ సంతకం అయింది గెజిట్ రావాల్సిఉంది అన్నారు. జగిత్యాల పట్టణంలో గత మున్సిపల్ లో చేసిన పనుల కన్నా 5 రేట్ల పైగా పనులు చేయడం జరిగింది.ఒక్కో వార్డులో 1 కోటి నిధుల పైగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయటం జరిగింది.నూతన నిర్మాణాలు చేపట్టే ముందు లేఅవుట్ ప్రకారం నిర్మాణం చేపట్టాలి. జగిత్యాల పట్టణంలో అమృత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మంచినీటి అందజేయడం కోసం పనులు జరుగుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్‌లు కొలాగాని ప్రేమలత సత్యం, వల్లేపు రేణుక మొగిలి,మలవ్వ తిరుమలయ్య, కో ఆప్షన్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ద్వారా

# పోటోగ్రాఫర్ భవన్ జిల్లా కార్యాలయం నిర్మాణానికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వం ద్వారా పోటోగ్రాఫర్ భవన్ జిల్లా కార్యలయం నిర్మాణానికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రెడ్డి ఫంక్షన్ హాల్‌కి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పట్టణానికి చెందిన తుర్పాటి శంకర్ ఇటీవల మరణించగా ఫోటోగ్రఫి కుటుంబ భరోసా పథకంలో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 1 లక్ష 60 వెలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేత్ర వైద్యునిగా సామాజిక సేవతో రాజకీయాలలోకి వచ్చానన్నారు. కంటికి కెమెరాకి చాలా దగ్గరి సంబంధం ఉంది, ప్రతి మనిషి తీపి జ్ఞాపకాలను కెమెరామెన్ బంధిస్తాడన్నరు. ఫోటో వీడియో గ్రాపర్స్‌తో ప్రతి కుటుంబానికి అనుబంధం ఉంటుంది అని తెలిపారు. ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి రాకేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు సిరి పురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, కోశాధికారి అంగరీ వంశీ కృష్ణ, కార్యవర్గ సభ్యులు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ఉదయం ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణ పూజ కార్యక్రమాన్ని పెండ్యాల బాలకృష్ణ గురు స్వామి శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందాన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయలైన ఆలయ నిర్మాణాలతో ఆధ్యాత్మిక వెల్లివిరుస్తుందన్నారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు నా పూర్తి సహాయ సహకారం అందిస్తానని విప్ లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అంతకుముందు మండలానికి సంబందించిన అయ్యప్ప మాలధారణ స్వాములు, పార్టీ శ్రేణులు లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి శైలందర్ రెడ్డి, రామ్మోహన్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,తిప్పర్తి చంద్రమౌళి, పెద్ది శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు మెరుగు మురళీ గౌడ్,బోడకుంటి రమేష్,బండమీది ముత్తయ్య,రామస్వామి, జిరెడ్డి మహేందర్ రెడ్డి,పూదరి రమేష్, మేరుగు నరేష్, గుమ్ముల వెంకటేష్, గోలి రత్నాకర్,బందెల ఉదయ్, గాజుల సతీష్, అనుమాల మంజుల, గంట్యాల రాజేందర్, ఎర్రోళ్ల మహేష్, పల్లెర్ల సతీష్, దొరిశెట్టి మల్లేష్,సంకోజీ నరేష్,మనీష్, బిడారి సతీష్,గాలిపెల్లి జగదీష్, మంచాల గోపాల్, బచ్చుల కుమార్, రేగుంట నర్సయ్య పాల్గొన్నారు.

# సౌదీ బాధితుడి కోసం స్పందించిన సీఎంఓ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




వీసా గడువు ముగిసి సౌదీ అరేబియా లో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల చిన్న భీమయ్యను ఇండియాకు తెప్పించాలని అతని భార్య గంగలక్ష్మి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) స్పందించింది. సాధారణ పరిపాలన శాఖ – ప్రవాసీ భారతీయుల విభాగం (జీఏడి–ఎన్నారై) ముఖ్య కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, సౌదీ అరేబియా రియాద్ లోని భారత రాయబార కార్యాలయానికి 'వైర్ మెసేజ్' పంపారు. భీమయ్య కుమారుడు సునీల్‌కు 'బోన్ మారో' (ఎముక మూలుగు) మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి అత్యవసరంగా తెప్పించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి 'ఎక్స్'లో చేసిన విజ్ఞప్తికి రియాద్‌లోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. సౌదీ లోని సామాజిక సేవకులు గాజుల నరేష్, మీర్జా బేగ్, మహ్మద్ ఫారూఖ్ అహ్మద్‌లు స్థానిక అధికారులతో, ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

# మండల ప్రత్యేక అధికారి సర్వే తీరు పరిశీలన

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ ఇబ్రహీంపట్నం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, రైతు భరోసా సర్వేలను మండల ప్రత్యేక అధికారి రఘువరన్ పరిశీలించి వివరాలు తెలుసుకొని సక్రమంగా అర్హులకే పథకాలు అందేలా చూడాలని అధికారులకు వివరించారు. ఆయన వెంట ఎం పీ ఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**సూర్య పెగడపల్లి**



అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా డి ఎం హెచ్ ఓ, ప్రమోద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి గురువారం వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఫార్మసీ సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులైన బీపీ, మధుమేహం, క్యాన్సర్ ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య ప్రసూతి సేవలను మరింత పెంచాలని, సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని సమీక్షించారు సూచించారు. కార్యక్రమంలో డి ఐ ఓ ఏ శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డాక్టర్ నరేష్, సిహెచ్ఓ మహేందర్ రెడ్డి, జాల శ్రీకాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అన్నా కరాటోత్సవం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజు స్వామివారికిఉదయం అన్నా కరాటోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్, పూజారి బీర్ నంది నరసింహ చారి, అంకం సుధాకర్, మధు, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రీమియర్ లీగ్ పోటీలు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కొల్వా యి గ్రామంలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్(క్రికెట్)లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహిం చారు. ఈ మ్యాచ్‌లో కాకా జట్టు(అశోక్ టీం) విజేతగా నిలవగా హెల్పింగ్ హాండ్స్ (లక్ష్మణ్ టీం) రన్నర్‌గా నిలిచింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేకులపెల్లి నాయకులు అనిల్, తాళ్ల ధర్మరామ్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు తుపాకుల తిరుపతి, లక్ష్మణ్ చల్ల, మ్యాడ మధు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య మల్లాపూర్**



ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అర్హులందరికి అందేలా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సర్వే కార్యాచరణ గురువారం ప్రారంభించారు. సాగు చేయని భూములను క్షేత్ర స్థాయిలో పర్యటించి గుర్తించాలని అనర్హులను తొలగించటకు సర్వే పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల కల్పనపై ఎంపిడివొ, గ్రామపంచాయతి కార్యదర్శిలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపిడివొ శశి కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అదికారిణి లావణ్య, ఎంపివొ జగదీష్, ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి...

## - రూ.10 లక్షలు మంజూరు చేస్తా - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

## - నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

దేవునిపల్లి శ్రీ. లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ.లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గ ఛైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య వెంకటేశం, చిట్యాల సతీష్, తాల్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, ముడుసు శ్రీనివాస్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి లక్ష్మీ నరసింహ చార్యులను దేవాదాయ ఇన్స్పెక్టర్ సుజాత, కార్య నిర్వాహక అధికారి ముద్దసాని శంకర్ గురు వారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే





విజయరమణ రావు పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకు లు పూర్ణకుంభ ఘన స్వాగతం పలికారు. ఆల యంలో ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతు ఆలయ ఆవరణలో పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేల చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను అభినందించారు. అందుగులపల్లి నుండి దేవునిపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు అర్ధాంతరంగా ఆగిన విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లగా త్వరలోనే రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆలయ అభివృద్ధిలో తాను ముందుంటానని తెలి పారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఈఓ శంకర్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బండారి రాంమూ ర్తి, అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింత పండు సంపత్, మాజీ ఉప సర్పంచ్ బొక్కల సంతోష్, కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి శంకర్, బొంకూరి అవినాష్, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గుర్రాల రాజు, చీకటి లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిన హరి హర క్షేత్రం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీహరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమరోగింది. గురువారం అయ్యప్ప స్వాము లు ఇరుముడి కార్యక్రమాన్ని గురు స్వామి బాల శంకర శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో కఠిన దీక్షలు చేసి అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి



కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధు వులు, మిత్రులతో ఆలయం ప్రాంగణం కోలా హలంగా మారింది. ఇరుముడి కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- జి ఎం దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని నూతన ఉద్యోగులకు మంద మర్రి ఏరియా జీఎం



జి.దేవేందర్ సూచించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్వాలిడేషన్ డిపెండెంట్లు 08 మందికి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1806 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిం దని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమ యాలు భిన్నంగా ఉంటాయని, విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రత కు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజ య్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షుడు రవి, పర్సనల్ మేనేజర్ సల్ల శ్యాం సుందర్, డివైపిఎం సత్య బోస్, రాజలింగు (ఒఎస్), ఏఐటీయూసీ బెల్లం పల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ పథకాల అమలు కు పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం



ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీకి సంబంధించిన సర్వే మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో జరుగుచుండగా 14వ వార్డులో నిర్వహించిన సర్వేను గురువారం కమిషనర్ పర్యవేక్షించారు.ప్రతి వార్డుకి ఒక్క వార్డు ఆఫీసర్ను నియమించినట్లు ప్రభుత్వం నుండి వచ్చిన డేటా ప్రకారం వార్డ్ ఆఫీసర్ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పూర్తి సమాచారం సేకరిం చడం జరుగుతుందని అన్నారు.అన్ని వార్డులలో సర్వే పూర్తయిన తర్వాత ఈ నెల 21 22 23 తేదీలలో వార్డుల వారీగా వార్డు ఆఫీసర్, కౌన్సిలర్ వార్డు ప్రజల సమక్షంలో సభ నిర్వహించుకుని ఆమోదం తెలిపిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఎంపికైన లబ్ధిదారులకు జనవరి 26వ తేదీన అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ షాహిద సబీర్ ఖాన్,వార్డ్ ఆఫీసర్ అశ్విత, మున్సిపల్ సిబ్బంది సతీష్, దిలీప్ పాల్గొన్నారు.

# త్వరలోనే అందుబాటులోకి 42 పడకల ఆసుపత్రి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూత నంగా నిర్మాణం చేయ బడుతున్న 42 పడకల ఆసుపత్రిని త్వరలోనే ప్రజలకు అందుబాటు లోకి తీసుకురానున్నట్లు



కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగ ణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌక ర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికత ను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డా.శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రిపబ్లిక్-డే వేడుకలను నిర్వహించాలి

**- మందమర్రి జిఎం జి.దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించా లని మందమర్రి జిఎం జి.దేవేందర్ అన్నారు. జిఎం కార్యాలయంలో



పలు విభాగాల అధికారులతో జిఎం జి. దేవేందర్ సమీక్ష నిర్వహించా రు.సింగరేణి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మందమర్రి లోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించాలని అన్నా రు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరి యా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డిజిఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ సల్ల శ్యాంసుందర్, ఐఈడీ డీజీఎం రాజన్న, సివిల్ ఎస్ఈ రాము, పలు డిపార్ట్మెంట్ల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు

**సూర్య కాల్వశ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట,వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ వ్యాధిపై అవగా హన సదస్సు నిర్వహించారు.



నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో టీబీ వ్యాధి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది,వచ్చిన వ్యాధిని నయం చేసుకునేందుకు ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలి మందులు ఎలా వాడాలి అనే విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం తెమడ పరీక్షల కోసం గ్రామస్తుల వద్ద నుంచి శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శ్రీనివాస్, హెచ్ఈ ఓ ఆరేపల్లి లక్ష్మణ్, ఎమ్ ల్ హెచ్ పి అమృత భవాని, ఏఎన్ఎం చాగంటి శైలజ, ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు

**సూర్య ముత్తారం**

రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన పాశం రాజమ్మ కు నిమ్స్ హాస్పటల్లో గుండె వైద్య చికిత్సకు సంబంధించి వైద్యం కోసం రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి ని ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.



### ప్రజా పాలన ఓర్వలేక

# విష ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠా

**- సీఎం రేవంత్ రెడ్డిపై అసత్యాలు ప్రచారం చేస్తున్న హరీష్ రావు, కేటీఆర్, కౌశిక్ రెడ్డి**
**- 2013 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డిపై నమోదైన 28 క్రిమినల్ కేసులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం..?**
**- సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు లేదని, అసత్యాలు ప్రచారం చేస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు నమోదు అయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా చేస్తున్న విషప్రచారాలను, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొట్టారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విఆర్ఎస్ దొంగల ముఠా నాయకులైన హరీష్ రావు కేటీ రామారావు కౌశిక్ రెడ్డిలు మీడియాలో తప్పు దోవ పట్టిస్తున్న అంశాలపై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధారాలతో యుక్తంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 నుంచి కౌశిక్ రెడ్డి మీద కేసుల పరంపర కొనసాగుతుందని ఆరోపించారు. 2013లో చంపుతానని బెదిరించిన ఘటనలో ఐపిసి506 కేసు, 2017లో ఐపిసి 507 కేసు, 506, 507, 447, వరంగల్ సుబేధారిలో లో 447, 427, వీనవంకలో ఐపిసి 504, 188, 174, ప్రభుత్వ ఉద్యోగి విధులను ఆటంకపరచడం చంపుతానే బెదిరించడం ఐపిసి351, 223, ఇలా17 కేసులు కేసీఆర్ ప్రభుత్వంలోనే నమోదు అయ్యయని విమర్శించారు. దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు సిగ్గు లేకుండా సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. 2014 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏవిధంగా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. అసత్యాలను ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠాను ప్రజలు అడుగడుగునా నిలదీయాలని కోరారు. మీడియాను, ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారానికి దిగిందని ఆరోపించారు. నేటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా బాగోతం బట్ట బయలు అయిందన్నారు. 2013 నుంచి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు ఎవరు బాధ్యత వహిస్తారో, ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఏం సమాధానం చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి సచిలుడని, నిజాయితీపరుడని అసలు పదేళ్లలో జరిగిన నేరాలకు, నమోదైన కేసులకు ఎలాంటి సంబంధం లేదని క్లీన్ చిట్ ఇస్తున్న దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు నిస్సిగ్గుగా మాట్లాడటంపై దుయ్యబట్టారు. గత ఏడాది కాలంలో ప్రజా పాలన దెబ్బకు బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని 65 లక్షల సభ్యత్వం కాస్త 20 లక్షలకు దిగజారిందని, బిఆర్ఎస్ దొంగల ముఠా ఇప్పటికైనా కళ్ళు తెరచి గ్రహించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి 40 లక్షల మంది ఎవరి దారి వాళ్లు చూసుకున్నారని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ఊహించడం హాస్యాస్పదమన్నారు. మొన్న కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుపై కౌశిక్ రెడ్డి దాడికి యత్నించాడని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ముందుగా, కౌశిక్ రెడ్డి చేయి పెట్టి నెట్టేసిన వీడియోను ప్లే చేసి చూపించారు. 40వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, మచ్చ లేనటువంటి, నిఖార్సయిన నేతను పట్టుకొని, మంత్రి శ్రీధర్ బాబు, నన్ను బెదిరించాడని ప్రెస్ మీట్ లో కౌశిక్ రెడ్డి ఆరోపించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. దౌర్జన్యానికి దిగిన, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, నీవు జూలుం చేయొద్దని, ఎమ్మెల్యేగా నీకు పద్ధతి కాదని వారిస్తే, మంత్రి శ్రీధర్ బాబు, తనను బెదిరించారని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇవన్నీ నేరపూరితమైనటువంటి చరిత్ర కలిగిన కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తన మీద నమోదైన కేసులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టించిందని ఆరోపించడం, మరోవైపు కౌశిక్ రెడ్డికి మద్దతుగా దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు, కేటీఆర్ మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. ఫార్ములా వన్ ఈకార్ రేస్ కేసులో రాష్ట్ర ప్రభుత్వ నిధులను విదేశాలకు మళ్లించి అడ్డంగా బుక్ అయిన ఏవన్ నిందితుడు కేటీ రామారావు అని విమర్శించారు. తమకు సంబంధం లేకుండా రూ.55కోట్లను మళ్లించాడని, స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టి, ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి, ప్రజల సొమ్మును ధ్వంసం చేసి, జులుంగా, దౌర్జన్యంగా ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకపరిచి, ఇలా వివిధ రకాలుగా ప్రజలను, ఉద్యోగులను హింసించి, చంపుతానని బెదిరించిన నేర సామ్రాజ్యానికి అధిపతిగా ఉంటూ, 28 కేసులతో అండర్ వరల్డ్ డాన్ మించిపోయిన కౌశిక్ రెడ్డి ఈరోజు నేను నీతి నిజాయితీపరుడనని ప్రజల కోసం, రైతుల కోసం పోరాటం చేసే నాయకుడిని చెప్పుకోవడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో నేర చరిత్ర కలిగిన వారికి బీఆర్ఎస్ లో ఏ విధంగా రెడ్ కార్పొరేట్ వేస్తున్నారు సభ్య సమాజం ఆలోచన చేయాలన్నారు. దొంగల ముఠా నాయకులు ప్రజలను ఏ విధంగా వంచించడానికి ప్రయత్నిస్తున్నారో ప్రజా ప్రభుత్వాన్ని ఏ విధంగా బదనాం చేయడానికి వస్తున్నారో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, ఒళ్ళు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. గత 12 సంవత్సరాలుగా లంగా పనులు దొంగ పనులు చేసి ఆ నెపాన్ని సీఎం రేవంత్ రెడ్డి మీద నెట్టేయడంపై మండిపడ్డారు. లక్షల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా కొల్లగొట్టిన మొక్కవోని ధైర్యంతో కడుపు కట్టుకొని ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమమే జెండాగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై మరొక్కసారి అసత్య ఆరోపణలు అవాకులు, చెవాకులు పేల్చితే కాంగ్రెస్ కార్యకర్తలు అడుగడుగునా తన్ని తరుముతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, వాడే వెంకట్ రెడ్డి,శ్రవణ్ నాయక్, కోరివి అరుణ్ కుమార్,తాజుద్దీన్,అర్ష మల్లేశం, భూమాగౌడ్, గంట శ్రీనివాస్,తమ్మిడి ఎజ్రా, మెరాజ్, అశ్రఫ్, మాసూమ్,నదీమ్, కీర్తి కుమార్, భారీ, జీడీ రమేష్,ఆంజనేయులు,అబ్దుల్ రహేమాన్,ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దొంగిలించిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**- 40 క్వింటాళ్ల వరి ధాన్యం, రూ. 40వేలు రికవరీ, రెండు వాహనాలు సీజ్**
**- వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి పేట సీఐ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**





గంభీరావుపేట మండలంలో ఇటీవల వరి ధాన్యం దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ వెల్లడించారు. వారి వద్ద నుండి 40 క్వింటాళ్ల వరి ధాన్యం, రూ. 40వేలునగదు రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల గంభీరావుపేట మండలం నర్మాల మల్లారెడ్డిపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల దాన్యం బస్తాలు సుమారు 40 క్వింటాళ్ల ఇటీవల దొంగిలించడం జరిగింది. గురువారం మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బీమ్ గల్ గణపురం కు చెందిన రాజేశ్వర్ పరుశరాములు అనే ఇద్దరు వ్యక్తులు రెండు వాహనాలలో ధాన్యం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. వీరు ఇద్దరు వ్యక్తులు రోజంతా ఉల్లిగడ్డల వ్యాపారం చేస్తూ, రాత్రి వేళల్లో వరి ధాన్యాన్ని దొంగిలించారు. దొంగిలించిన వారి ధాన్యాన్ని తరలిస్తుండగా మల్లారెడ్డిపేట కమాన్ వద్దా పట్టుకున్నామని సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వీర్నపల్లి మండలంలో కూడా ఇటీవల వరి ధాన్యాన్ని దొంగతనం చేసిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన స్వామి అనే వ్యక్తిని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. స్వామి నుండి ఏడు బస్తాల వరి ధాన్యాన్ని స్టాటర్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వరి ధాన్యం దొంగతనం కేసులో చాకచక్యంగా దొంగలను పట్టుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు శ్రీనాథ్ శ్రీనివాసులను ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. స్థానిక ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ పిఆర్టియూ గంగాధర మండల శాఖ అధ్యక్షుడుగా మొగిలి కాంతయ్య

**సూర్య గంగాధర**





ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ (పిఆర్టియు టీజి) ఉపాధ్యాయ సంఘం గంగాధర మండల అధ్యక్షుడుగా మొగిలి కాంతయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల ప్రశాంత్‌ను నియమించినట్లు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నియామకం జరిగిన ఇరువురు ఉపాధ్యాయులు మండలంలోని తాడిజెర్రి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా, ప్రశాంత్ గారు గర్శకుర్తి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల శాఖను పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాతూరి రాజ్ రెడ్డి,మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఆరియు టిజి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోమటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిందం రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల మహేందర్, మొగిలి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు చొల్లూరి రామకృష్ణ, కె.సుమ, మండలంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్న రెడ్డి కొనసాగింపు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు రెండవ సారి కర్ర సత్యప్రసన్న రెడ్డిని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించి నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా జిల్లా నాయకులు పాల్గొన్నారు. సత్యప్రసన్న మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఇంకా కృషి చేస్తాను అని తెలిపినారు.

## సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డుకు ఎంపికైన గోనెల సమ్మన్న

**సూర్య, వీణవంక**



హైదరాబాద్ లోని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అయిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ 5వ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సమాజ సేవకులకు, ఉత్తమ కళాకారులకు అందజేస్తున్న సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డుకు కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజును ఎంపిక చేసినట్లు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. సరోజనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మన్న ముదిరాజ్ అమ్మ ఫౌండషన్ ద్వారా చేస్తున్న సమాజ సేవలు, వారు సమాజాన్ని మేల్కొల్పే పాటలు రాస్తూ, పాడుతూ గోనెల గళం అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రసారం చేస్తున్నందుకుగాను తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈనెల 20వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని డా. సరోజనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ద్వారా మేము చేస్తున్న సేవలను, గోనెల గళం యూట్యూబ్ ఛానల్ ద్వారా పాటలు రాస్తూ, పాడుతూ సమాజాన్ని చైతన్యపరుస్తున్నందుకు గాను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన డాక్టర్ సరోజనమ్మ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**



ఇటీవల సింగిల్ విండో డైరెక్టర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వారి కుటుంబాన్ని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డిలు పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవరెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి
మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో గురువారం వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ



అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉన్నత్తాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి జనార్దన్, వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం... కుటుంబానికి రక్ష...

## - మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

సూర్య, హుజురాబాద్
మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి రక్ష అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ బస్తీ దవఖాన ఆవరణలో ఆరోగ్య మహిళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతంలోని సుమారు 50 మంది మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుటుంబంలో మహిళల పాత్ర ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటే ఆ



కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంను ప్రతి మహిళ వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా లబ్ధి పొందాలన్నారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మరింత బాగుంటుందని, అందువల్లనే ప్రతి గురువారం మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి ఒక్క మహిళకు వ్యక్తిగత శ్రద్ధ అవసరమని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మధు, డాక్టర్ జరీనా, డాక్టర్ గీతలు మహిళలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారెపల్లి సుశీల, ఉజ్మా నూరిన్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, హెచ్ఈఓ విజేందర్ రెడ్డి, చుక్కయ్య, అనిత, రవి, సత్యం, సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యంను విమర్శిస్తే నియోజకవర్గంలో అడుగడుగునా అడ్డుకుంటాం

## - దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ కమిషన్ రాజా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్
## - విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

సూర్య, గంగాధర
చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే నియోజకవర్గంలో అడగడుగునా అడ్డుకుంటామని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడగొండ నర్సింగ్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య హెచ్చరించారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సొంత అభివృద్ధి కే ప్రాధాన్యత ఇచ్చాడని, బూరుగుపల్లి గ్రామంలో ప్యాలెస్ లాంటి ఇంటిని నిర్మించుకున్నాడని, అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, నియోజకవర్గం అభివృద్ధి అన్న సంగతి ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు.వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడానికి లక్షలాది రూపాయలు లంచం తీసుకున్న చరిత్ర రవిశంకర్ సొంతమన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఒక్క రూపాయి ఆశించకుండా కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇచ్చాడని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గంలో అలాంటి పోస్టు ల కోసం అధికారులను పీడించి లక్షలాది రూపాయలను వసూలు చేసిన ఘనుడు రవిశంకర్ అని ఎద్దేవా చేశారు.సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన న్యాయం జరగాలన్న సదుద్దేశంతో పోస్టులను పారదర్శకంగా ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దక్కుతుందన్నారు.దళిత బంధు పథకంలో ఆర్థిక సహాయాన్ని అర్హులకు అందకుండా చేసి, మధ్యవర్తుల ద్వారా కమిషన్లు వసూలు చేసి అనర్హులకు కట్టబెట్టిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని దుయ్యబట్టారు.చొప్పదండి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని, గ్రామాల్లో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, తడగొండ హనుమంతు,ముచ్చ శంకరయ్య, దికొండ మధు, గంగాధర సుదర్శన్, దోమకొండ మహేష్, మ్యాక వినోద్, కోలాపురం లక్ష్మణ్, కర్ర శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, బొమ్మవేణి తిరుపతి, వేముల భాస్కర్, తోట కరుణాకర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో ఆటల పోటీలు

సూర్య, వీణవంక



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం స్వామి వివేకానంద 162వ జయంతి వీక్లీ సెలబ్రేషన్‌లో భాగంగా నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారి యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఫిజికల్ ఫిట్ నెస్ దే సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. యూత్ సభ్యులు వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి పోటీ లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి ప్రదానం చేశారు. యూత్ అధ్యక్షులు కర్రె నాని, గోనెల పెద్దలు, ప్రశాంత్, నరేష్, బాలస్వామి, రాము, అనిల్, సురేష్, పవన్, రాజు, గణేష్, హరీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ లంక రవీంధర్ మృతిపట్ల కరీంనగర్ మాజీ ఎంపీ, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం రోజు లంక రవీంధర్ నివాసంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు,42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు కార్పొరేటర్‌తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లంక రవీంధర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కలెక్టరుకు పుస్తకాలను బహుకరించిన పొన్నం రవిచంద్ర

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



సీనియర్ జర్నలిస్ట్, రచయిత, కవి డా.పొన్నం రవిచంద్ర తాను రాసిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్‌కి అందజేశారు. ఆయన వెంట మాడిశెట్టి గోపాల్, వెంకటరమణ ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన టీఎన్జీవో నాయకులు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణ రావుని కలిసిన టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. కలిసిన వారిలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం నా శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు,రాష్ట్ర టీఎన్జీవోల సంఘం సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు, శ్రీకాంత్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, కరీంనగర్ జిల్లా నాయకులు మన్‌ప్రీత్ సింగ్, మహేశ్ ఉన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బకాయిలు రాక పెన్షనర్లు, మధ్యతరగతి చిరు ఉద్యోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, రావలసిన డి ఎ లు, పిఆర్సి ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ కు సంబంధించిన తదితర విషయాలను వారికి తెలియజేశారు. చర్చించిన విషయాలపైన సానుకూలంగా స్పందిస్తూ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి ప్రత్యేకంగా తీసుకొనివెళ్ళి చర్చిస్తానని, రావలసిన పెండింగ్ బకాయిలను ఇప్పించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

# సాగుకు యోగ్యం కానీ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలన

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలంలోని సైదాబాద్, విలాసాగర్ గ్రామాల పరిధిలో గల సాగుకు యోగ్యం కానీ భూములను గురువారం వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాలలో గురువారం నుండి సాగుకు యోగ్యం కాని భూములను సర్వే చేసి గుర్తించడం జరుగుతున్నదని మండల వ్యవసాయ అధికారి ఎండీ. ఖాదర్ హుస్సేన్ అన్నారు. క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగుకు యోగ్యం కానీ భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.మడిపల్లి, బిజిగిరి షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో శుక్రవారం క్షేత్ర పరిశీలన జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్, ఆర్ఐలు ఎండి. నదీమ్, గడ్డం శంకర్, ఏఈఓ లు అచ్యుత్, రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

సూర్య, కొత్తపల్లి



దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై అనేకమైన దాడులు జరుగుతున్నాయని తక్షణమే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టులపై దాడులు జరగడం అప్రజాస్వామ్యకమైన చర్య అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



TGNPDCL కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్గా బాధ్యతలను కంచనపల్లి ఉపేందర్ స్వీకరించినారు. వరంగల్ కార్పొరేట్ ఆఫీసు నుండి డిఇ MRT అండ్ ఎనర్జీ ఆడిట్ అసెస్మెంట్ నుండి అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ బదిలీపై వచ్చి కరీంనగర్ DE Tech. బాధ్యతలు స్వీకరించినారు. ముందుగా SE మేక రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.కార్యక్రమంలో DEs, SAO, AOs, PO, ADEs, అధికారులు,యూనియన్లు, అసోసియేషన్లు నూతన డి ఈ ఉపేందర్‌కి శుభాకాంక్షలు తెలిపినారు.

# యదేచ్ఛగా అభివృద్ధి పనుల వేలంపాట

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరపాలక సంస్థ పిలిచిన SDF,SUDA FUNDS,MO LADS 4 కోట్ల రూపాయల పనుల టెండర్లలో కాంట్రాక్టర్లు వారి అసోసియేషన్ కార్యాలయంలో సిండికేట్ గా మారి పుల్లను అసోసియేషన్ ద్వారా కొనుగోలు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు కొనుగోలు చేయాలంటే ఒక్కొక్కరు రూ .50000 డిపాజిట్ చేయాలని అనుకొని తర్వాత ఆ సొమ్మును 30000 గా కుదించారు తరువాత ఒక్కటైనా కాంట్రాక్టర్లు ఎవరైతే 30,000 చెల్లించారు వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనేలా నిర్ణయించుకున్నారు. తద్వారా కార్పొరేషన్ పిలిచిన టెండరు తేదీ కంటే ముందుగానే అనధికార టెండరింగ్ నిర్వహించింది కాంట్రాక్టర్స్ అసోసియేషన్. అలా డిపాజిట్లు సేకరించిన అసోసియేషన్ ద్వారా పనుల వేలంపాట నిర్వహించి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. దాని ద్వారా కాంట్రాక్టర్లు అంచనాలకు






సమానంగా రేట్లు టెండర్ వేసి అవకాశం ఉంటుంది. ఒకవేళ సిండికేట్ కాకపోతే ఒక్కో పనికి 15 నుంచి 20% తక్కువ రేట్లకు టెండర్ పడడం ద్వారా బల్దియా కు నిధులు మిగులుతాయి. ఇలా సిండికేట్ గా మారి పనులను పెంచుకోవడం వల్ల అందియాకు 20% నష్టం అంటే దాదాపు ఎనిమిది లక్షల రూ. వాటిల్లే అవకాశం ఉంటుంది.

**మున్సిపల్ ఆవరణలోనే వేలంపాట**

ఇది ఇలా ఉంటే గతంలో కాంట్రాక్టర్ల అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి అధికారులు కేటాయించిన దుకాణ సముదాయంలోని షట్టర్లలో ఈ వేలం పాట, నగదు డిపాజిట్ల సేకరణ, కాంట్రాక్టర్ల పేర్ల నమోదు ప్రక్రియ, పనుల పంపకాలు అంతా నిర్వహించడంనగరంలో చర్చనీయాంశమయ్యింది. కేవలం నగరపాలక సంక్షేమ సంఘం కోసం తీసుకున్న షెటర్లలో చట్ట వ్యతిరేకమైన డిపాజిట్ల సేకరణ,వేలంపాటలు నిర్వహించు కోవడం దాని ద్వారా బల్దియా ఆదాయానికి గండి కొట్టడం సంచలనమైంది.

**గతంలో ఇలా జరిగితే చర్యలు**

ఇలాంటి వేలం పాటలో పనుల పంపకాలు అసోసియేషన్ కు కొత్త కాదు. మునిసిపల్ ద్వారా టెండర్లు పిలిచిన ప్రతిసారి సమావేశం ఏర్పరచుకోవడం పనుల పంపకాలు చేసుకోవడం వేలంపాట నిర్వహించుకోవడం జరుగుతునే ఉన్నా కొంత రహస్యంగా జరిగేది. కానీ ప్రస్తుతం ఈ తతంగాన్ని బహిరంగంగానే నిర్వహించి కాంట్రాక్టర్ల బలాన్ని ప్రకటించుకున్నారు. అయితే గతంలో కొందరు కమిషనర్లు చూసి చూడనట్టుగా పోయినా ఐఏఎస్ హోదా కమిషనర్లు మాత్రం సంబంధిత టెండర్ల వేలంపాట వారి దృష్టికి రాగానే టెండర్లను ఓపెన్ చేయకుండానే రద్దు చేసి ఇంకోసారి అసోసియేషన్ కార్యాలయంలో ఇలాంటి వేలం పాటలు నిర్వహిస్తే షెటర్ల కేటాయింపును కూడా రద్దు చేస్తామని తెలిపిన సందర్భాలు ఉన్నాయి. మరి ప్రస్తుతం కాంట్రాక్టర్ల సంఘం డిపాజిట్లు సేకరించి పనుల అమ్మకాలు నిర్వహించడం చట్టగతిరేకమైన కార్యక్రమం అది కూడా నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో దుకాణాల కోసం కేటాయించబడ్డ సెటప్లలో చేయడం ద్వారా కలెక్టర్, కమిషనర్ ఏలాంటి చర్యలు తీసుకుంటారు చూడాలి.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక

**- దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దు.. - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త కార్యక్రమాల అమలులో దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ/వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, ప్రభుత్వ పథకం ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని, అటువంటి దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు



తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ/వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి, ప్రజలందరి ఆమోదంతో సదరు జాబితాను ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దళారులను నమ్మే మోసపోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

**- వార్షిక క్రీడల వల్ల సమర్థవంతంగా విధుల నిర్వహణ - జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

క్రీడలతో స్నేహ భావం పెంపొందడంతో పాటు పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం ఒత్తిడితో పనిలో నిమగ్నమైన పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం లో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడాజ్యోతిని మైదానం చుట్టూ




తిరిగి ఎస్పికి అందజేయగా ఆయన క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని సూచించారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందాలని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించ నున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు, రంగా రెడ్డి, %రూ.రా% శశికల, డి సి ఆర్ బి, ఎస్ బి, ఐ టి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్, రవి, కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి , సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు, ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సదాశివ పల్లి కూడలిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. క్యాంపునకు హాజరైన మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకో వాల న్నారు. ఆరు నెలల తరువాత మళ్లీ ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకో వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాలు, వార్డులలో క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశా య్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలో కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజేష్ (52) మండల కేంద్ర శివారు ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లై 12సం.. లు గడుస్తున్న సంతానం కలగడం లేదని భార్య భర్తలు తరచూ గొడవ పడుతుండేవారు ఈ క్రమంలో మంగళవారం ఇంటి నుండి బయటకు వెళ్లిన రాజేష్ మల్లాపూర్ శివారులో ఉరి వేసుకుని మరణించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 13 మంది ఏఎస్ఐ లకు పదోన్నతి

**- పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది**

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ గురువారం తన కార్యాలయంలో అభినందించి వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ ప్రజల్లో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు ఉండాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదే క్రమశిక్షణతో మిగతా సర్వీస్ ను పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ముఖ్యంగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండడమే కాకుండా విధులను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, సుందర్ రావు, కమీషనరేట్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.



# అసలైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు

**సూర్య, సెంటినరీ కాలనీ**

అసలైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ పై క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్, సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగుల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని



భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్ళు రప్పలు ఉన్న భూములు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించు కున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్‌గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారీగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడిఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తర్వాత తుది జాబితా ఆన్ లైన్‌లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో కమాన్ పూర్ తాసిల్దార్ వాసంతి, గిరిదవారి స్రవంతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను చేయాలి

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య - కథలాపూర్**



భూ సర్వేను పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అధికారులకు ఆదేశించారు. గురువారం మండలంలోని దుంపేట, పోసాని పేట గ్రామాల్లో రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం సాగుకు పనికిరాని భూములను గుర్తించడానికి జరుగుతున్న సర్వేను సందర్శించారు. గ్రామాల్లో వివిధ సర్వే నంబర్లో నిర్మించుకున్న ఇండ్లను పరిశీలించి నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మదన్ మోహన్,తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి యోగిత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# రేకుర్తిలో భూముల సర్వే

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని రేకుర్తి, బద్దిపల్లి, బావుపేటలో సాగుకు అవసరమైన సేద్యం భూముల యొక్క వివరాలను రైతుల నుండి మండల వ్యవసాయ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా నిజా నిజాలను నీకు తేల్చేందుకు ఈ సర్వేను చేస్తున్నామని వ్యవసాయ అధికారులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ స్థాయిల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన జాగిరి రాజయ్య(70) గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అంతిమ సంస్కారాలకు రామకృష్ణ సేవా సమితి వారు 5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడిది పేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం రామకృష్ణ సేవాసమితి చొప్పదండి వారిని సంప్రదించారు. స్పందించిన దాత బొల్లం ప్రవీణ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంత్యక్రియలకు 5,000 రూపాయలు సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారం, సభ్యులు పడకంటి కృష్ణ చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమళ్ళ గంగయ్య, ముద్దం తిరుపతి పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన బొల్లం ప్రవీణ్ కు, నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలందరికీ రామకృష్ణ సేవాసమితి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## - ఎం.వి.ఐ కంచి వేణు

**సూర్య, హుజురాబాద్**

రహదారుల పై వాహనాలు నడిపే వారికి, వెళ్లే వారికి రహదారి భద్రతా నియమాల పట్ల అవగాహన అవసరమని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని మోటార్ క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరం అని, ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపకూడదని అన్నారు. ట్రాఫిక్ ను గమనించి సహనంతో దాటాలని, క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం అని, డ్రైవర్ల తమ పక్కన ఎవరిని ఎక్కించుకోకూడదని, అతివేగం ప్రమాదకరం



అని గుర్తుంచుకోవాలని అన్నారు. మలుపులు రద్దీగా ఉండే ప్రదేశాలలో వాహనాన్ని నెమ్మదిగా నడపాలని, సరియగు హారన్ ఉపయోగించాలని, రాత్రి సమయంలో ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు హెడ్ లైట్ డిప్ చేయాలన్నారు. నిర్ధారిత స్థలంలో వాహనములను పార్కు చేయాలని, రాత్రి వేళలో వాహనాన్ని నిలిపినప్పుడు పార్కింగ్ లైట్స్ తప్పనిసరిగా వేయాలని ఆయన వివరించారు. వాహనము నడిపేటప్పుడు పక్కవారితో సంభాషించకూడదని, వాహనము మలుపు తిరిగినప్పుడు, నిలుపుకున్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలని, పరిమితి మించి మోటార్ క్యాబ్‌లో ప్రయాణికులను తీసుకువెళ్ళకూడదని అన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్, మోటార్ క్యాబ్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు సమస్యలపై దృష్టి పెట్టండి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర సమస్యలు, ఇతర గొడవలు కాకుండా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్రాంత సమస్యలపై దృష్టి పెట్టాలని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని, పార్టీ అధినాయకుల మెప్పుకోసం అనవసర రాద్ధాంతం చేయరాదని అన్నారు. నియోజకవర్గానికి నిధులు ఎలా తేవాలో, అభివృద్ధి ఎలా చేయాలో అనే విషయంపై దృష్టి పెడితే బాగుంటుందని ఆయన అన్నారు.

# యూసుఫ్ నగర్‌లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**సూర్య కోరుట్ల రూరల్**



సంక్రాతి సందర్భంగా యూసుఫ్ నగర్ గ్రామంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు రన్నర్ టీం లకు తాజా మాజీ సర్పంచ్ తుకరాము గౌడ్ కప్పులతో పాటు మెమంటోస్ షీల్డ్‌లను నగదు అందజేశారు. మాజీ సర్పంచులు పల్లె తుక్కయ్య, ఏనుగందుల సత్యనారాయణ, వీడీసీ అధ్యక్షులు శ్రీనివాస్, నగదును అందించడం జరిగింది ప్రతి ఒక్కరు మాట్లాడుతూ మన గ్రామంలో ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్ అనేది చాలా మంచి పరిణామం అని యువత మన గ్రామానికి ఆదర్శంగా నిలువులని, ఈ కార్యక్రమంలో శివాజీ, టీం విన్నర్‌గా అంబేద్కర్ టీం రన్నర్‌గా గెలిచారు గెలిచిన రెండు టీం లకు అభినంద'నలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు మన గ్రామంలో ఎల్లప్పుడూ జరగాలని, మండలంలో యూసఫ్ నగర్ ఆదర్శంగా నిలవాలని అందరూ కలిసి మెలిసి ఉండాలని తుకారాం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ పృథ్వి శ్రీనివాస్, గౌడ్ జాఫర్, శివాజీ, టీం మరియు అంబేద్కర్ టీం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుల

# కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని స్థానిక వీఎస్ గార్డెన్‌లో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం స్థానిక మండల సమావేశం నిర్వహించారు.ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7 న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని,ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు,మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బొనగిరి కిషన్, జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్, నియోజకవర్గ ఇంచార్జి పోడేటి సునీల్,మండల అధ్యక్షులు దోర్నేల వేణు గోపాల్, మండల అధికార ప్రతినిధి పాలెపు సురేష్,మాజీ ఉప సర్పంచ్ భాపురపు నర్సయ్య,సీనియర్ నాయకులు తలారి రాజేష్,ఉద్యోగ సంఘం నాయకులు బొల్లె చిన్నయ్య, మాదిగ సంఘం లింగపల్లి రాజేష్, దులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మల్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత ఆదివారం కరీంనగర్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో తీవ్రంగా ఖండిస్తూ అనంతరం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి, కంచర లక్ష్మణ చారి, దూదం రామాంజనేయులు, శ్రీకోటి శ్రీకాంత్, కటకం వినయ్, తాళ్ల హరినాథ్, గుర్రం వెంకన్న, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సరఫరా

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు**
**- జిల్లాలోని 6 ఇసుక రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు**
**- నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్**

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఇటీవలే జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్‌లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారంలోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథనిలోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్‌లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్‌ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్‌కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్‌లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని



అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్‌లో 1000, జూలపల్లిలో 1700, ఓదెలలో 1150, శ్రీరాం పూర్‌లో 1100,పాలకుర్తిలో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## చివరి ఆయకట్టుకు నీళ్లు అందించడమే లక్ష్యం

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టుకు నీళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం, శ్రీరాంపూర్, వెన్నంపల్లి, జాఫరాన్పేట్, కునారం, ఇదిలాపూర్ గ్రామాల్లోని ఎస్సారెస్పీ కాలువల వెంట పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ ఆయా గ్రామాల రైతులు సాగుచేసిన యాసంగి పంటలకు సాగు నీరు అందించేందుకు శక్తిమేర ప్రతిరోజు కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనాప్పటికీ యాసంగి పంటలకు నీళ్లు వచ్చే విధంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ముళ్ళ పొదలను, బండరాళ్లను జెసిబిల సహాయంతో తొలగించి చివరి భూములకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదిలాపూర్ గ్రామంలో వరి పొలం నాటు వేస్తున్న రైతులతో మాట్లాడారు. ఇదిలాపూర్ గ్రామ చివరి వరకు ఎస్సారెస్పీ నీటిని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌కు



గ్రామస్తులు గొర్ల దేవేందర్, నేదునూరి అఖిలేష్, తాళ్లపల్లి మొగిలి, అనూష మోహన్ రెడ్డి, పరకటి సదానందం, జక్కుల కొమురయ్య, నూనె రాజు కోట నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లిని సన్మానించిన జీఎం

సూర్య, సెంటినరీ కాలనీ



జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను సన్మానించారు.

## రూ. 25 వేలు విరాళం అందజేసిన ఓసీపీ-1 ఈపి ఆపరేటర్

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం సెంటినరీ కాలనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏసి ఏర్పాటుకు రూ.25 వేలను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ రేండ్ల కుమారస్వామి అందచేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి లక్ష పసుపు కొమ్ముల కుంకుమార్చన పూజ లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు నిర్వహించారు. ఆలయ ఇంచార్జ్ దొంతుల సురేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కల్వచెర్ల ఆర్యవైశ్యులు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి గర్భగుడిలో ఒక ఏసీ కావాలని అడిగిన వెంటనే స్పందించి రూ.25 వేలు ఆలయ కమిటీ సభ్యులకి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలవచర్ల గ్రామ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రావికంటి గుండయ్య, జనరల్ సెక్రటరీ బెజవాడ అశోక్, ఉపాధ్యక్షులు గుండ శంకరయ్య, జిల్లా ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నలమాను ప్రభాకర్, ఇంచార్జ్ దొంతుల సురేష్, సలహాదారులు గుండ శ్రీనివాస్, ఆలయ పూజారి విజయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఏరియా జిఎం బండి వెంకటయ్య**

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని వకీల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఈ నెల 18వ తేదిన పెంచికల్ పేట్ కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదే విధంగా జూట్ బ్యాగుల శిక్షణను కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## చెమ్రి క్వార్టర్‌లలోకి ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యాలయం

**- త్వరలో డైరెక్టర్(పా) చే ప్రారంభం**

సూర్య, సెంటినరీ కాలనీ




సెంటినరీ కాలనీలోని రామగిరి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న చెమ్రి క్వార్టర్ ను ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) కార్యాలయం రామగుండం లోకల్ సెంటర్‌కు యాజమాన్యం కేటాయించింది. ఇప్పటివరకు ఈ కార్యాలయం ఏపీఎ విటిసి కార్యాలయం లో ఉండగా దీనిని మార్చడం జరిగింది. 2015లో ఈ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేశారు. 2015-17 కి మధ్య చైర్మన్‌గా డా.ఎం.ఎస్.వెంకట్రామయ్య, సెక్రటరీ గా కె.రామ్మోహన్, 2017-19లో కే.రామ్మోహన్, హన్మకొండ వీరాస్వామి, 2019-22 లో హన్మకొండ వీరాస్వామి, లక్ష్మయ్య, 2022-24లో కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పి.అప్పారావు వ్యవహరించారు. ప్రస్తుతం 2024-26లో చైర్మన్‌గా ఎస్టీపిపి జైపూర్ పవర్ ప్లాంట్ లో ఎస్ఈ గా పనిచేస్తున్న పి.అప్పారావు, సెక్రటరీ గా రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు నియమితులయ్యారు. ఈ కార్యాలయంను త్వరలో డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

## మంథని మున్సిపల్‌లో నూతన రేషన్ కార్డ్స్ సర్వే

సూర్య మంథని



మంథని మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో నూతన రేషన్ కార్డు సర్వేను చేపట్టారు. మంథని మునిసిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి సమక్షములో నూతన రేషన్ కార్డ్స్ కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన జాబితను మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్‌తో కలిసి పరిశీలించారు. మంథని మునిసిపల్ పరిధిలోని అన్ని వార్డులలో కౌన్సిలర్ల సమక్షములో వార్డ్ ఆఫీసర్స్ నూతన రేషన కార్డ్స్ పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రములో పాలక వర్గ సభ్యులు వేముల లక్ష్మి సమ్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ భూసేకరణకు సహకరించండి

సూర్య, సెంటినరీ కాలనీ



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి సింగరేణి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో భూసేకరణకు సహకరించాలని ఆయన కోరారు.

## మరణలోనూ లక్ష్మీనారాయణ మహోపకారం

సూర్య యైటింక్లైన్ కాలనీ



8వ కాలనీలోని నివాసముండే అరిగెల శ్రీనివాస్ ఓ సి పి 1 తండ్రి లక్ష్మీనారాయణ గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంత రాములు అవగాహన కల్పించగా వారి కుటుంబ సభ్యులు పెద్ద మనసుతో సమాజ హితాన్ని కాంక్షించి వారి నేత్రాలను దానం చేయుటకు ముందుకు రావడం జరిగింది ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించి ఐ బ్యాంకుకు హైదరాబాద్ పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, సభ్యులు ప్రవీణ్ పాల్గొన్నారు, ఇంటి పెద్దను కోల్పోయిన బాధలో కూడా వారు నేత్రదానం చేయడం అభినందనీయం వారి కుటుంబ సభ్యులు నేత్రదాత భార్య లక్ష్మీబాయి, కొడుకు శ్రీనివాస్- కోడలు లావణ్య అల్లుళ్ళు జిల్లల తిరుపతి గౌడ్ కొప్పుల రవీందర్ గౌడ్ కూతుర్లు భూలక్ష్మి సుజాత గార్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్, గౌరవతెలియజేశారు, ఫ్రెండ్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి సలహాదారు మారెల్లి రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రాజమహేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# జనవరి 26న నాలుగు కొత్త పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య ముత్తారం**

జనవరి 26న నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే నాలుగు నూతన పథకాలను గ్రామసభ, కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ముత్తారం మండలంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై ముత్తారం తహశీల్దార్ సుమన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి మండలంలోని తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగుల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా నుంచి తొలగించాలన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్



దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరాని కి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మండలంలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకోవాలని ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న నాలుగు కొత్త కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీ ల్దార్ సుమన్, ఏవో అనూష, ఎంపీడీవో సురేష్, ఎంపిఓ గోవర్ధన్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ తాహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాన్ అఫ్ ద మ్యాచ్ అవార్డు ను అందచేసిన ఏఎస్ఐ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని రాణీ రుద్రమదేవి క్రీడా మైదానంలో జరుగుతున్న దివంగత శ్రీపాద కప్ స్మారక క్రికెట్ కప్ టోర్నమెంట్ లో గురువారం జరిగిన బోయిన్ పేట కమాన్పూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో బోయిన్ పేట్ జట్టు సభ్యులు భూమయ్యకు మ్యాన్ ఆఫ ద మ్యాచ్ అవార్డు ను రామగిరి మండల పోలీస్ స్టేషన్ ఏఎస్సై వినోద్ కుమార్ అందించారు.

## బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టిల మండల అధ్యక్షా కార్యదర్శుల నియామకం

**సూర్య - కథలాపూర్**



బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం నూతన మండల అధ్యక్షునిగా ఆకుల రంజిత్, మండల ప్రధాన కార్యదర్శిగా కాలు రాజేష్‌లకు గురువారం నియామక పత్రంను మండల కార్యదర్శి రెండ్ల లచ్చయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ల ఆదేశాలతో వీరిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో సౌకర్యాలు

### - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



హైదరాబాదులోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఉన్న సౌకర్యాలను ఇక్కడి గోదావరి నది తీరాన ఉన్న హిందూ స్మశాన వాటికలో అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నట్లు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో ఉన్న సౌకర్యాలను ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి అధికారులతో కలిసి పరిశీలించారు. మరణించిన ప్రతి ఆత్మను గౌరవించడానికి కట్టుబడి ఉన్నామని, మరణించిన వారి అంత్యక్రియలు, కర్మలు వారి జ్ఞాపకార్థం తగిన విధంగా నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఆధునిక, పర్యావరణ అనుకూలమైన శ్మశానవాటిక ను అభివృద్ధి చేయడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని, గంభీరమైన క్షణాలలో కరుణ, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు దీటి బాలరాజు, కాంట్రాక్టర్ విశ్వతేజ, పలువురు అధికారులు ఉన్నారు.

## ధృవీకరణ తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ సూపర్ చెక్ చేయడంతో పాటు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కై క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ధ్రువీకరణ తీరును పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ పరిశీలించారు. ఈ మేరకు గురువారం నగర పాలక సంస్థ అధికారులతో కలిసి 38 వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 21, 22, 23 తేదీలలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యాభై డివిజన్ లలో నిర్వహించనున్న వార్డు సభల్లో లబ్దిదారుల జాబితా ప్రదర్శించి ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల వైద్యఖర్చులపై ప్రభుత్వ వివరణ

**సూర్య, జగిత్యాల**

ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులు పొందడానికి సంబంధించిన విషయంలో వివరణాత్మక ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసిందని, ఆ వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. పెన్షనర్లు ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తీసికొని వైద్యఖర్చులను ఆ సంస్థ నుంచి పొంది తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీయంబర్స్మెంట్ పొందవచ్చునా?అనే దానిపై క్లారిఫికేషన్ ఇవ్వాలని తమ అసోసియేషన్ సమర్పించిన వినతి పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్లారిఫికేషన్ ఇచ్చారని,ఆ మేరకు ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ఆ సంస్థ నుంచి డబ్బులు పొంది,తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీయంబర్స్మెంట్ పొందవచ్చని, అయితే మొత్తం అయిన ఖర్చులు మించకూడదని ఆ వివరణ లో పేర్కొన్నట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు.

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి నియమితులైయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా జీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకానికి సంబంధించిన ప్రతిపాదనను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆమోదించారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు తెలిపారు. ఈ మేరకు గురువారం గాంధీ భవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా తాను నియామక పత్రం అందుకున్నట్లు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు.ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాలు సూచనల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతంకై తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పాత్రికేయులకు తెలిపారు.

## రైతు భరోసా సర్వే ప్రారంభం

**సూర్య మేడిపల్లి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేప ట్టిన రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతు పథకానికి సంభందించి న సర్వే గురువారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సర్వేను అడిషనల్ కలెక్టర్ లత పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్ డీ ఓ దివాకర్, తహశీల్దార్ వసంత, అగ్రికల్చర్ ఆఫీసర్ మహమ్మద్ షాహిద్ ఆలీ,ఏ ఈ ఓ మంజుల పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

**సూర్య -కోరుట్ల**



అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ,రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు కృష్ణారావు పరామర్శ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మరణించిన బాధిత కుటుంబీకులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మల్లాపూర్, ముత్యంపేట్, సాతరం గ్రామాల్లో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట పూంద్ర శ్రీనివాస్రెడ్డి, విడిసి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, వాకిటి భూమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నరసయ్య, మరిపెల్లి మల్లయ్య, చెక్కపల్లి కిషన్ గౌడ్, కొప్పెర చిన్న హనుమంతు, బాపురెడ్డి తదితరులు వున్నారు.

